క్లుప్తంగా

అశ్వత్థంలో హుండీ కానుకల లెక్కింపు



హుండీ కానుకలను లెక్కిస్తున్న దేవదాయశాఖ అధికారులు

పెద్దపప్పూరు: అశ్వత్థంలో మాఘమాసం నాలుగో ఆదివారం తిరుణాల సందర్భంగా భక్తులు హుండీల్లో వేసిన కానుకలను సోమవారం దేవదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ లక్ష్మీనారాయణ, ఆలయ చైర్మన్ చిక్కేపల్లి శ్రీనివాసరెడ్డి, ఈఓ సుబ్రమణ్యం నేతృత్వంలో లెక్కించారు. తాత్కాలిక హుండీల నుంచి రూ.5,32,863, శాశ్వత హుండీల ద్వారా రూ. 2,55,334 ఆదాయం వచ్చినట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా భద్రతా వారోత్సవాలు



కార్మికులతో ప్రమాణం చేయిస్తున్న దృశ్యం

తాడిపత్రిటౌన్: మండలంలోని తలారిచెరువు గ్రామంలో ఉన్న పెన్నా సిమెంట్ కర్మాగారంలో సోమవారం భద్రతా వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫ్యాక్టరీ చీఫ్ జనరల్ మేనేజర్ క్రిష్ణయ్య మాట్లాడుతూ ఈ నెల 10 వరకు భద్రతా వారోత్సవాలు నిర్వహిస్తామన్నారు. ఈ సందర్భంగా పతకా ఆవిష్కరణ చేశారు. కార్మికులకుతో భద్రత ప్రతిజ్ఞ చేయించారు. ప్రతి ఒక్కరూ నియమాలు పాటిస్తూ ప్రమాదాలకు దూరంగా ఉండాలన్నారు. అనంతరం విద్యార్థులకు కార్మికుల భద్రతపై వ్యాసరచన, చిత్రలేఖనం, భద్రతా నినాదాలపై పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో కార్మికులు, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు రిజిస్ట్రేషన్ పత్రాల పంపిణీ

గుంతకల్లుటౌన్: నవరత్నాలు–పేదలందరికీ ఇళ్లు పథకం కింద ఇంటి స్థలాలు పొందిన లబ్ధిదారులకు మంగళవారం ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి చేతుల మీదుగా రిజిస్ట్రేషన్ పత్రాలు అందజేయనున్నట్లు మున్సిపల్ కమిషనర్ పి.వెంకటరమణయ్య సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. స్థానిక మార్కెట్ యార్డులో ఉదయం 9:30 గంటలకు జరిగే కార్యక్రమానికి లబ్ధిదారులు హాజరు కావాలన్నారు. ప్రజాప్రతినిధులు, నాయకులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

అన్నదాతలకు సత్కారం



అన్నదాతల కుటుంబాన్ని సత్కరిస్తున్న శివమాలధారులు

పామిడి: పట్టణంలోని భోగేశ్వరాలయంలో 41 రోజుల పాటు శివమాలధారులకు నిర్వహించిన అన్నదాన కార్యక్రమం సోమవారం ముగిసింది. ఈ సందర్భంగా శివ మాలధారుల ఆధ్వర్యంలో అన్నదాతల కుటుంబాన్ని ఘనంగా సత్కరించారు. 41 రోజుల పాటు అన్నదానం చేసిన పత్రాపుల్లయ్య కుటుంబాన్ని ఈసందర్భంగా శివమాలధారులు పూలమాలలు వేసి శాలువాలతో సన్మానించారు.

ఘనంగా అనఘాష్టమి వ్రతం

పామిడి: పట్టణంలోని మహాయోగ దత్త పీఠంలో సోమవారం పీఠాధిపతి సురేంద్ర మహారాజ్ ఆధ్వర్యంలో అనఘాష్టమి వ్రతం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా అనఘాదేవి, దత్తాత్రేయ విగ్రహాలను శోభాయానంగా అలంకరించారు. వేదపండితుల మంత్రోచ్చారణల నడుమ ప్రత్యేక పూజలు చేశారు. దేవతామూర్తుల కలశాలను ఉంచి పూజించారు. దత్తపాదుకలు, దత్త విగ్రహం, సాలగ్రామాలు, పంచామృతాలు, అభిషేకం , కథాశ్రవణం చేశారు. భక్తులు హాజరై మొక్కులు తీర్చుకున్నారు.

గుండె వైద్య శిబిరానికి స్పందన



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యుడు

తాడిపత్రి అర్బన్: రోటరీక్లబ్ ఇన్నర్ వీల్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన ఉచిత గుండె వైద్య శిబిరానికి అనూహ్య స్పందన లభించింది. శిబిరంలో మధుమేహం, రక్తపోటు, ఈసీజీ, 2డీ ఎకో తదితర పరీక్షలు నిర్వహించారు. 120 మందికి పరీక్షలు నిర్వహించి, వారిలో 10మందిని ఉన్నత పరీక్షల కోసం రెఫర్ చేసినట్లు వైద్యుడు నాగరాజు తెలిపారు. కార్యక్రమంలో ఇన్నర్ వీల్ క్లబ్ అధ్యక్షురాలు జ్యోతి, కార్యదర్శి కౌసర్, కోశాధికారి రషీద, సభ్యులు పాల్గొన్నారు.

గెలిచేది, నిలిచేది వైఎస్సార్‌సీపీనే





మహిళా సంఘాలకు చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యేలు వెంకటరామిరెడ్డి, శంకరనారాయణ, జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, హాజరైన వేలాది మంది మహిళలు

- చంద్రబాబు, లోకేష్, పవన్‌మాటలు ఎవరూ నమ్మరు
- ఎమ్మెల్యేలు వై. వెంకటరామిరెడ్డి, శంకర నారాయణ,జెడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మ
- ఘనంగా 'వైఎస్సార్ ఆసరా' సంబరాలు
- లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ పత్రాల అందజేత

గుత్తి: వచ్చే ఎన్నికల్లో గెలిచేది, నిలిచేది వైఎస్సార్‌సీపీనేనని గుంతకల్లు ఎమ్మెల్యే వై. వెంకటరామిరెడ్డి, పెనుగొండ ఎమ్మెల్యే శంకర నారాయణ, జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ అన్నారు. గుత్తిలోని ఎమ్మెస్ ఫుట్‌బాల్ క్రీడా మైదానంలో సోమవారం వైఎస్సార్ ఆసరా నాలుగో విడత సంబరాలు వైభవంగా నిర్వహించారు. మహిళలు భారీ ఎత్తున తరలివచ్చారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గుంతకల్లు, పెనుకొండ ఎమ్మెల్యేలతో పాటు జెడ్పీచైర్‌పర్సన్ హాజరయ్యారు. గుత్తి మున్సిపల్ చైర్‌పర్సన్ వన్నూర్‌బీ, గుంతకల్లు వైస్ చైర్‌పర్సన్ నైరుతీరెడ్డి, గుత్తి మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్లు బిందె వరలక్ష్మి, పద్మలతారెడ్డి, ఎంపీపీ విశాలాక్షి, మార్కెట్‌యార్డు చైర్మన్ సునీలాయాదవ్, మెప్మా టీఎంసీ కెరన్, సీఓలు సురేఖ, సుమన దుర్గ, ఆర్‌పీలు, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు శ్రీనివాసరెడ్డితో కలసి వారు జ్యోతి ప్రజ్వలన చేశారు. ముందుగా సీఎం వైఎస్ జగన్ చిత్ర పటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు, జెడ్పీ చైర్‌పర్సన్ మాట్లాడారు. చంద్రబాబు అబద్ధాలు, లోకేష్ అర్థం లేని మాటలు, పవన్ కళ్యాణ్ నిలకడలేని మాటలను రాష్ట్రంలో ఎవరూ నమ్మరన్నారు. వచ్చే ఎన్నికల్లో గెలిచేది వైఎస్సార్‌సీపీనేనన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యమన్నారు. 2014లో 650 ఉత్తుత్తి హామీలిచ్చి చంద్రబాబు అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని వర్గాలను మోసం చేశారన్నారు. చివరకు మేనిఫెస్టోను వెబ్ సైట్‌లో లేకుండా చేశాడన్నారు. మళ్లీ ఇప్పుడు చంద్రబాబు, పవన్ కళ్యాణ్, లోకేష్‌తో కలసి అబద్ధాల హామీలు గుప్పిస్తున్నాడన్నారు. వారి మాటలు నమ్మి మోసపోద్దన్నారు. సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా భావించి ముందుకెళ్తున్న సీఎం వైఎస్ జగన్‌ను మరోసారి ముఖ్యమంత్రిని చేసుకోవాలన్నారు. ఇప్పటి వరకూ సీఎం వైఎస్ జగన్ నిరుపేదల ఖాతాల్లో సంక్షేమ పథకాల నగదును జమ చేయడం కోసం 125 సార్లు బటన్ నొక్కాడన్నారు. వచ్చే ఎన్నికల్లో జగన్ రుణం తీర్చుకోవడానికి రెండుసార్లు మీరు బటన్ నొక్కాలన్నారు. అనంతరం గుత్తి మున్సిపాలిటీ, రూరల్‌లోని 1,298 మహిళా సంఘాలకు వైఎస్సార్ ఆసరా నాల్గవ విడత ద్వారా రూ.12.77 కోట్ల విలువచేసే మెగా చెక్కు మహిళా సంఘాలకు అందజేశారు. అలాగే 496 మంది లబ్ధిదారులకు ఇంటి స్థలాల రిజిస్ట్రేషన్ పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు, ఎంపీపీ విశాలాక్షి, జెడ్పీటీసీ రాధిక, జెడ్పీ మాజీ సభ్యుడు ప్రవీణ్‌కుమార్‌యాదవ్, మాజీ ఎంపీపీ కోనా మురళిధర్‌రెడ్డి, పార్టీ పట్టణ, మండల కన్వీనర్లు పీరా, గోవర్ధన్‌రెడ్డి, సచివాలయ పట్టణ, మండల కన్వీనర్లు రంగస్వామి, సుభాష్‌రెడ్డి, ఎంపీడీఓ శ్రీనివాసులు, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ మల్లయ్యయాదవ్, జిల్లా కార్యదర్శులు గురుప్రసాద్‌యాదవ్, బళ్లారి రాజ్‌కుమార్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు సీవీ రంగారెడ్డి, రామరంగారెడ్డి, కౌన్సిలర్లు, సర్పంచులు,ఎంపీటీసీలు, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



లబ్ధిదారులకు ఇంటి రిజిస్ట్రేషన్ పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే వెంకటరామిరెడ్డి

సొంతింటి కల నెరవేర్చడమే జగన్ లక్ష్యం



బుక్కరాయసముద్రం: ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్ పత్రాలను పంపిణీ చేస్తున్న ఆలూరు సాంబశివారెడ్డి, సమన్వయకర్త వీరాంజనేయులు

బుక్కరాయసముద్రం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పేదల సొంతింటి కళ నెరవేర్చడమే లక్ష్యంగా పాలన సాగిస్తున్నారని ఏపీ ప్రభుత్వ విద్య సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి, శింగనమల నియోజకవర్గ సమన్వయకర్త వీరాంజనేయులు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో పేదలకు ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్ పత్రాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్ర చేసిన సమయంలో ఇళ్లు లేని నిరు పేదల కష్టాలను కళ్లారా చూశారన్నారు. అధికారంలోకి వచ్చాక పేదోడి సొంతింటి కల నెరవేర్చే దిశగా అడుగులు వేసి జగనన్న గృహ నిర్మాణ పథకం క్రింద అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇంటి స్థలంతో పాటు ఉచితంగా ఇళ్లు నిర్మించుకునేలా ఆర్థికసాయం చేస్తున్నారన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఇల్లు కావాలంటే జన్మభూమి కమిటీల దయాదాక్షిణ్యం ఆధారపడాల్సి వచ్చేదన్నారు. మండలంలో 1,855 మందికి ఇళ్ల స్థలాలు అందించామని, వాటిలో 1,125 మందికి ఇళ్లు రిజిస్ట్రేషన్లు చేసి, ఉచితంగా శాశ్వత హక్కు పత్రాలు అందిస్తున్నామన్నారు. వీటి ద్వారా బ్యాంకు రుణాలు పొందేందుకు అవకాశం ఉందన్నారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాలు కొనసాగడంతో పాటు, మరింత అభివృద్ధి జరగాలంటే వచ్చే ఎన్నికల్లో మరోసారి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు ఆలూరి రమణారెడ్డి, మండల కన్వీనర్ అంకే నరేష్, సర్పంచ్ పార్వతి, తహసీల్దార్ హనుమంతనాయక్, డిప్యూటీ తహసీల్దార్ నరేష్‌కుమార్, ఎంపీటీసీ కాలువ వెంకటలక్ష్మి, నాయకులు పూల నారాయణస్వామి, చికెన్ నారాయణస్వామి, సర్పంచ్ ఎర్రిస్వామి, మసూద్, కుళ్లాయప్ప, రామచంద్ర, శివారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



శింగనమల: సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేస్తున్న ఆలూరు సాంబశివారెడ్డి, వీరాంజనేయులు

17 కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

శింగనమల: అనంతపురంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం సీఎం రిలీఫ్ ఫండ్ కింద నియోజకవర్గంలోని 17 కుటుంబాలకు రూ.25.31 లక్షల విలువ చేసే చెక్కులను ని ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి, నియోజకవర్గ సమన్వయకర్త వీరాంజినేయులు పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇప్పటికే అనేక సంక్షేమ పథకాల ద్వారా పేదలను ఆదుకుంటున్నారన్నారు. కొంత మంది మెరుగైన వైద్యం కోసం పెద్ద ఆసుపత్రులకు వెళ్లి వైద్యం చేయించుకొని వచ్చిన వారికి సీఎం సహాయ నిధి కింద నిధులు మంజూరు చేస్తున్నారన్నారు. మీరందరూ జగనన్నకు అండగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, బాధితులు పాల్గొన్నారు.

పేదలకు గృహ హక్కు పత్రాల పంపిణీ



యాడికిలో లబ్ధిదారులకు గృహ హక్కు పత్రాలు అంజేస్తున్న అధికారులు, నాయకులు



గార్లదిన్నె ఎంపీడీఓ కార్యాలయంలో మాట్లాడుతున్న తహసీల్దార్ లోకేశ్వరి

యాడికి: సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఇంటి పట్టా లబ్ధిదారులకు పూర్తి హక్కు కల్పించడమే లక్ష్యంగా ఉచితంగా రిజిస్ట్రేషన్ చేయించారని తహసీల్దార్ మోహనవల్లి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ సమావేశ భవనంలో మండల వ్యాప్తంగా 16 సచివాలయాలకు చెందిన 828 మంది పేదలకు ఇళ్ల రిజిస్ట్రేషన్ హక్కు పత్రాలను సర్పంచు అనూరాధ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్‌తోపాట వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు, జెడ్పీ మాజీ సభ్యుడు వెంకటరామిరెడ్డి, ఉప సర్పంచు కాసా చంద్రమోహన్, సీనియర్ నాయకుడు బాలా రమేష్‌బాబు మాట్లాడారు మండల వ్యాప్తంగా 37 గ్రామాల్లోని జగనన్న కాలనీల్లో 828 మందికి ఇళ్ల పట్టాలు పంపిణీ చేశామన్నారు. పట్టాలు పొందిన వారికి శాశ్వత హక్కు కలిగేలా ప్రభుత్వం ఆయా గ్రామ సచివాలయాల్లో ఉచితంగా రిజిస్ట్రేషన్ చేయించిందన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ చెన్నప్ప, ఎంపీటీసీలు నాగరాజు, రామ్మోహన్, ఈఓపీఆర్డీ వెంకటేశ్వర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

గార్లదిన్నె: జగనన్న కాలనీల్లో ఇలు నిర్మించుకున్న లబ్ధిదారులకు పూర్తి హక్కు కల్పించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి దక్కిందని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నరేంద్ర, ఎంపీపీ వెంకటనారాయణ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఇంటి పట్టాలు రిజిస్ట్రేషన్ పత్రాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదల సొంతింటి కల సాకారం చేసేందుకు జగనన్న కాలనీల్లో రూ.లక్షలు విలువ చేసే స్థలమిచ్చి, ఇల్లు మంజూరు చేశారన్నారు. అలాగే ఇంటి పట్టాలు రిజిస్ట్రేషన్ చేసి ఇస్తున్నారన్నారు. అనంతరం లబ్ధిదారులకు ఇంటి రిజిస్ట్రేషన్ పత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కుంచం రామ్మోహన్‌రెడ్డి, జంబులదిన్నె సొసైటీ చైర్మన్ సుధాకర్‌రెడ్డి, తహసీల్దార్ లోకేశ్వరి, ఇన్‌చార్జ్ ఎంపీడీఓ వెంకటలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేట్ వైద్యం పేదలకు వరం

పామిడి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో పేదలకు కార్పొరేట్ వైద్యం ఓ వరమని వైఎస్సార్‌సీపీ ఐటీ జిల్లా అధ్యక్షుడు వై.రాజశేఖర్‌రెడ్డి అన్నారు. సోమవారం స్థానిక కమ్యూనిటీ ఆస్పత్రి వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పామిడిలో దాదాపు 7 కోట్ల రూపాయలతో కార్పొరేట్ ఆసుపత్రికి దీటుగా కమ్యూనిటీ ఆసుపత్రి నిర్మించారన్నారు. అన్ని రకాల సౌకర్యాలతో కూడిన ఈ ఆసుపత్రి పేదల ప్రజల ఆరోగ్యానికి ఎంతో దోహదపడుతోందన్నారు. మండలానికి రెండు పీహెచ్‌సీలు అందుబాటులోనికి తేవడమే కాకుండా ప్రభుత్వం ఒక్కో పీహెచ్‌సీలో ఇద్దరేసి డాక్టర్లను నియమించిందన్నారు. ఆరోగ్యశ్రీకార్డు కింద రూ.25లక్షలతో ఉచిత కార్పొరేట్ వైద్యంతో వైద్యరంగానికే పెద్దపీట వేసిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పెద్దకాలువ వినోద్‌కుమార్, శివ, నరేంద్ర, రామాంజనేయులు, నాగేష్‌యాదవ్ పాల్గొన్నారు.

ఉపాధి పనులపై శ్రద్ధ పెట్టండి

యల్లనూరు: ఉపాధిహామీ పనులపై ప్రతి ఒక్కరూ శ్రద్ధ పెట్టాలని ఎంపీడీఓ వీరరాజు సూచించారు. సోమవారం ఉపాధిహామీ సిబ్బంది సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ జాబ్‌కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి ఉపాధి పనులు కల్పించాలన్నారు. ఉపాధి రికార్డులను జాగ్రత్తగా ఉంచుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏపీఓ షబ్బీర్‌బాషా, టీఏలు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

ఫ్యాను గుర్తుకు ఓటెయ్యండి



శింగనమల ఎస్సీ కాలనీలో ప్రచారం చేస్తున్న నియోజకవర్గ సమన్వయకర్త వీరాంజనేయులు

శింగనమల: సంక్షేమ పథకాల సారథి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎంగా చేసుకుందామని, ఇందుకు ప్రతిఒక్కరూ ఫ్యాన్ గుర్తుకు ఓటెయ్యాలని నియోజకవర్గ సమన్వయకర్త వీరాంజనేయులు కోరారు. సోమవారం శింగనమలలోని ఎస్సీ కాలనీలో ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కులమతాలు, పార్టీలు చూడకుండా అర్హతే ప్రామాణికంగా ముఖ్యమంత్రి జగనన్న పేదలకు సంక్షేమ పథకాలు , అందజేస్తున్నారన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో జన్మభూమి కమిటీల పేరుతో కేవలం వారి పార్టీ కార్యకర్తలకే సంక్షేమ పథకాలు అందించారన్నారు. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు పింఛన్ తీసుకోవాలంటే పంచాయతీ కార్యాలయం వద్ద వేచి చూసే పరిస్థితి ఉండేదన్నారు. ప్రస్తుతం సీఎం జగన్ ఇంటి వద్దకే వచ్చి పింఛన్ పంపిణీ చేసేవిధంగా సచివాలయ, వలంటీర్ వ్యవస్థను తీసుకువచ్చారన్నారు. సంక్షేమ పథకాలు మళ్లీ కొనసాగాలంటే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకుందామన్నారు. కార్యక్రమంలో నాటక అకాడమీ చైర్‌పర్సన్ ప్రమీల, సర్పంచ్ నాగమునెమ్మ, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ శివశంకర్‌రెడ్డి, కోఆప్షన్ మెంబర్ ఆలీ, ఉప సర్పంచ్ లక్ష్మీనారాయణరెడ్డి, గొల్లారెడ్డి, భాస్కర్, ఎల్.రాజు, నాగవర్ధన్, నవీన్, వీరాంజనేయులు, చిన్న కమ్మన్న, నల్లప్ప, అబ్దుల్, వెంకటనారాయణ, పాపారాయుడు, మధు, నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ గెలిస్తేనే సంక్షేమ పథకాలు



మహిళకు సంక్షేమ పథకాలను వివరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకుడు కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి

యాడికి: వచ్చే ఎన్నికల్లో మరోమారు వైఎస్సార్‌సీపీని గెలిపిస్తే ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు యథావిధిగా అంతాయని వైఎస్సార్‌సీపీ నాయకుడు కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. సోమవారం ఉదయం మండల కేంద్రంలోని ఆంజనేయస్వామి కాలనీ, సినిమాహాలు, సబ్ రిజిస్టర్ కార్యాలయం, సాయంత్రం పెద్దపేట గ్రామంలో ఆయన పర్యటించారు. ప్రతి ఇంటికీ వెళ్లి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో సంక్షేమ పథకాల ద్వారా ఎంత లబ్ధి చేకూరిందో లబ్ధిదారులకు వివరించారు. ఆయన మాట్లాడుతూ గత టీడీపీ ప్రభుత్వం ఎన్నికల్లో వందల హామీలిచ్చి, వాటిని నెరవేర్చకుండా ప్రజలను మోసం చేసిందన్నారు. తమ ప్రభుత్వం నవరత్నాల పేరుతో తొమ్మిది హామీలిచ్చి, అంతకంటే ఎక్కువగా అమలు చేసిందని గుర్తు చేశారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎం చేసుకుందామన్నారు. కార్యక్రమంలో జెడ్పీ మాజీ సభ్యుడు వెంకటరామిరెడ్డి, నాయకులు బాలా రమేష్ బాబు, భోగాతి బ్రహ్మానందరెడ్డి, జూటూరు భాస్కర్‌రెడ్డి, ఎరికలప్ప, వడ్డే శంకర్, రామాంజనేయులు, రామకృష్ణ, సుబ్బారెడ్డి, వాసు, మహబూబ్ హుసేన్, సందీప్, పెద్దపేట క్రిష్టారెడ్డి, లక్ష్మిదేవి తదితరులు పాల్గొన్నారు.

సైబర్ సెక్యూరిటీపై అవగాహన అవసరం



మాట్లాడుతున్న ప్రొఫెసర్ శోభాబిందు

బుక్కరాయసముద్రం: విద్యార్థులకు చదువులతో పాటు సైబర్ సెక్యూరిటీపై అవగాహన అవసరమ ని అనంతపురం జేఎన్‌టీయూ కంప్యూటర్ సైన్స్ విభాగం ప్రొఫెసర్ శోభాబిందు అన్నారు. గురువా రం మండలంలోని రోటరీపురంలో ఉన్న ఎస్‌ఆర్‌ఐటీ ఇంజినీరింగ్ కళాశాలలో బీటెక్ విద్యార్థులకు కాటాలజ్డ్ అండ్ సపోర్టెడ్ బై ది, నేషనల్ కౌన్సిల్ ఫర్ సైన్స్ అండ్ టెక్నాలజీ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు సైబర్ సెక్యూరిటీపై అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ బాలక్రిష్ణ, కంట్రోల్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ వెంకటనాగజయుడు, కంప్యూటర్ సైన్స్ విభాగం అధిపతి డాక్టర్ హేమంత్ కుమార్ యాదవ్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అలాగే కళాశాలలో డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ ఐఐఐ, ఈఈఈ విద్యార్థులకు లోటల్టేజీ ఎలక్ట్రికల్ డిస్ట్రిబ్యూషన్ ప్రొడక్ట్స్ అండ్ సిస్టంలో ఇన్నోవేషన్స్‌పై టెక్నికల్ టాక్ నిర్వహించారు. ఈ సందర్భంగా బెంగళూరుకు చెందిన ష్నైడర్ ఎలక్ట్రిక్ కంపెనీ ఎలక్ట్రికల్ ఇంజినీరు రాజు మాట్లాడుతూ ఎలక్ట్రానిక్స్ చదువుతున్న విద్యార్థులు విద్యుత్ ప్రసారం, ఉత్పత్తి, సరఫరా వంటి అంశాలపై అవగాహప పెంపొందించుకోవాలన్నారు. కార్యక్రమంలో కేటీ ప్రశాంతి, ప్రిన్సిపల్ డాక్టర్ బాలక్రిష్ణ, టీపీఓ డాక్టర్ రంజిత్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్, ఈఈఈ హెచ్‌ఓడి మేరీమాత, విద్యార్థులు పాల్గొన్నారు.

శివరాత్రి ఉత్సవాలు జయప్రదం చేయండి

పామిడి: పట్టణంలోని భోగేశ్వరాలయంలో ఈనెల 8న నిర్వహించే మహా శివరాత్రి ఉత్సవ పూజా కార్యక్రమాలను జయప్రదం చేయాలని ఆలయ కమిటీ ప్రెసిడెంట్ ఎన్ మురళీధర్‌గుప్తా, ఈఓ ఏ క్రిష్ణయ్య సోమవారం తెలిపారు. శుక్రవారం తెల్లవారుజాము 4 గంటల నుంచి గణపతి పూజ పుణ్యాహవాచనం, ఏకవార రుద్రాభిషేకం, స్వామి దర్శనం ఉంటుందన్నారు. మధ్యాహ్నం 12.30 గంటలకు మహాన్యాస పూర్వక ఏకాదశవార రుద్రాభిషేకం, మధ్యాహ్నం 3 గంటలకు స్వామి ప్రత్యేక అలంకరణ ఉంటుందన్నారు. సాయంత్రం 5 గంటలకు దివ్యదర్శనం తీర్థప్రసాద వినియోగం ఉంటుందన్నారు. అదేరోజు రాత్రి 10 గంటలకు శివపార్వతి దేవతామూర్తుల ఉత్సవ విగ్రహాలకు గ్రామోత్సవం నిర్వహిస్తామన్నారు.

ముస్తాబైన ఆలయాలు

గార్లదిన్నె: ఈ నెల 8న శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మండలంలోని పెనక చెర్ల చితంబరి స్వామి ఆలయం, కోటంక కొండల్లో వెలసిన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో 108 సాలగ్రామ శివలింగాల ఆలయం ముస్తాబయ్యాయి. అలాగే పెనకచెర్లలో మహా శివరాత్రి జాగారణ మరుసటి రోజు చితంబరి స్వామి తిరునాల నిర్వహించడం అనవాయితీ. అందులో భాగంగా ఆలయ కమిటీ సభ్యులు తిరునాల ఏర్పాట్లు చేస్తున్నారు. కోటంకలో 108 సాలగ్రామ శివలింగాలకు అభిషేకాలు, అర్చనల కోసం నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు.

ప్రజాస్వామ్యాన్ని కాపాడే ఆయుధం ఓటు



బీఎల్‌ఓలు, సచివాలయ కార్యదర్శుల సమావేశంలో మాట్లాడుతున్న ఆర్‌డీఓ శ్రీనివాసరెడ్డి

గుంతకల్లుటౌన్: ప్రజాస్వామ్యాన్ని కాపాడే ఏకైక ఆయుధం ఓటు అని, ప్రలోభాలకు గురికాకుండా ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని గుంతకల్లు ఆర్డీఓ వి.శ్రీనివాసరెడ్డి తెలిపారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు మంగళవారం స్వీప్(సిస్టమేటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్టోల్ పార్టిసిపేషన్) ఆధ్వర్యంలో మున్సిపల్ కౌన్సిల్ హాల్‌లో ఓటు వినియోగం, పోలింగ్ శాతం పెంపు తదితర అంశాలపై బీఎల్‌ఓలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, సచివాలయ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఆర్డీఓ మాట్లాడుతూ ఓటింగ్ శాతం పెంచేందుకు ఎన్నికల సంఘం చేపట్టిన చర్యల్లో భాగంగా రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలో ఒక బూత్‌లెవెల్ అవేర్‌నెస్ గ్రూప్ అనేది ఏర్పాటు చేసి బీఎల్‌ఓ లేదా యాక్టివ్‌గా ఉన్న సామాజిక, స్వచ్ఛంద కార్యకర్తలు ఓటు వినియోగం, పోలింగ్ శాతం పెంపుపై ప్రజలను చైతన్యవంతుల్ని చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మున్సిపల్ కమిషనర్ వెంకటరమణయ్య, తహసీల్దార్ శేషఫణి, ఎన్నికల డీటీ యు.ఆదినారాయణ, అధికారులు పాల్గొన్నారు.

ఇంటింటా 'పల్స్ పోలియో'

గార్లదిన్నె: మండల వ్యాప్తంగా ఇంటింటా పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా వైద్య సిబ్బంది గ్రామాల్లో పర్యటించారు. సోమవారం ఆయా గ్రామాల్లో వైద్యసిబ్బంది, అంగన్ వాడీ సిబ్బంది ఇంటింటికి వెళ్లి పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. పీహెచ్‌సీ వైద్యులు గౌతమి, దిలీప్‌కుమార్, మంజుల మాట్లాడుతూ ఐదేళ్లలోపు పిల్లలకు తల్లిదండ్రులు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలన్నారు. పోలియో చుక్కలు వేసుకోవడం వల్ల జీవితంలో పోలియో వచ్చే అవకాశం ఉండదన్నారు.

రబీలో ఈ-క్రాప్ బుకింగ్ పూర్తి

గార్లదిన్నె: మండల వ్యాప్తంగా 2023–24 సంవత్సరం రబీలో పంటలు సాగు చేసిన రైతులందరికీ ఈ క్రాప్ బుకింగ్ చేశామని మండల వ్యవసాయ అధికారి సోమశేఖర్ తెలిపారు. సోమవారం ఏఓ మాట్లాడుతూ రబీ సీజన్‌లో మొత్తం 4,028 ఎకరాల్లో 1730 మంది రైతులు ఈ క్రాప్ బుకింగ్ చేసుకున్నారన్నారు. అలాగే సామాజిక తనిఖీలో భాగంగా ఆయా ఆర్బీకే కేంద్రాల్లో రైతుల జాబితా అందుబాటులో ఉందని, ఏమైనా సందేహాలుంటే మంగళవారం సాయంత్రం లోపు ఆర్బీకేల్లో సిబ్బందికి తెలియజేయాలన్నారు. ఈనెల 8న ఫైనల్ అర్హుల జాబితా విడుదల చేస్తామన్నారు. అర్హత ఉన్న ప్రతి రైతుకూ బీమా అందేలా చర్యలు తీసుకుంటామన్నారు.

శోకసంద్రంలో 'అప్పేచర్ల'

పెద్దవడుగూరు: మండలంలోని అప్పేచర్ల గ్రామానికి చెందిన డిగ్రీ విద్యార్థి శేషారెడ్డి మహాబలిపురం వద్ద సముద్రంలో గల్లంతై మృతి చెందిన సంఘటన విదితమే. విద్యార్థి మృతదేహం సోమవారం తెల్లవారుజామున గ్రామానికి చేరుకోవడంతో గ్రామస్తులు శోకసంద్రంలో మునిగారు. అనంతరం నిర్వహించిన అంత్యక్రియంలో గ్రామస్థులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

కర్ణాటక మద్యం పట్టివేత

గుంతకల్లుటౌన్: పట్టణంలోని పోర్టర్స్ లైన్‌లో కర్ణాటక మద్యాన్ని విక్రయిస్తున్న షేక్ భానూబీ అనే మహిళ నుంచి 94 టెట్రా(90 ఎంఎల్) ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నట్లు వన్‌టౌన్ సీఐ రామసుబ్బయ్య తెలిపారు. సోమవారం స్థానిక డీఎస్పీ శివ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు ఆమెను అరెస్ట్ చేసి మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారన్నారు.

పశువుల అక్రమ రవాణాదారులపై కేసు

గుత్తి: గుత్తి ఆర్‌ఎస్‌లోని పత్తి కొండ ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్ద ఆదివారం రాత్రి ఓ కంటైనర్ లారీలో పశువులను అక్రమంగా తరలించడానికి ప్రయత్నిస్తున్న ఇద్దరిని పోలీసులు అదుపులోకి తీసుకున్న విషయం విదితమే. పశువులను అక్రమంగా తరలించడానికి ప్రయత్నించిన కర్ణాటక రాష్ట్రానికి చెందిన మహమ్మద్ నసిరుద్దిన్, హుస్సేన్‌పై సోమవారం ఎస్ఐ నబీ రసూల్ కేసు నమోదు చేశారు. అలాగే కంటైనర్‌ను సీజ్ చేశారు. 27 ఎద్దులు, మరో రెండు ఎనుములను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.